# సామెతల పుట్ట

"సునీతా! మాటనీకొస్తావా? చాలా బాగుందిట. టిక్కెట్లు నేనే తెస్తా. నేను పెట్టుకుంటా ఖర్చులు" అన్నది శోభ.

"నాకు వీల్లేదు. 'గురువుల రాక దాసి మృతి' అన్నారు. పనిపిల్ల యెగనామం పెట్టింది. ఆయన కోసం ఫ్రెండ్స్ వస్తారుట. టీ టిఫిన్ అందించాలి" అన్నది సునీత.

"పోనీలే. నేనూ శ్యామలా వెళ్ళొస్తాం. దాన్ని పిలవటాని కెళ్తున్నా" అన్నది శోభ.

"ఇహ అయినట్టే. 'కదిలిస్తే కంపు కంపూ' అని దాన్ని కదిలించావంటే సామెత చెప్పనిదీ ఒక్క మాటా మాటాడదు. యెగతాళి గాదు. సంక నాకనా? అని వాడుతూ ఆపదు. నువ్వొక్కత్తెవే వెళ్ళొస్తే మంచిదేమో!" అన్నది సునీత.

"ఒంటికాయ సొంఠికొమ్ము అనీ, ఒంటిపిల్లి రాకాసిలాగా ఒక్కత్తెనే వెళ్ళి రానా?"

"నువే మొదలెట్టావూ, నాకు పనుంది" సునీత తలుపేసుకున్నది.

"శ్యామలా! మేటనీకి వెళ్దాం వస్తావా?"

"కొత్త బిచ్చం పొద్దెరగదని ఒంటిగంటకే వచ్చావే" అన్నది శ్యామల.

"నా అలిగుణం నేనెరగనా"? అన్నాడుట. నువ్వు సాదు కామాక్షమ్మలాగా, యెంత సేపటికీ తేవేణం తెగదైపాయె, తయారయేప్పటికి నాలుగౌతుంది. ఇప్పటినించే పూదర పెడితే, కదిలిరాలది దూరమా, భారమా అంటుంటే తెమిలి పూడిపడతా వని వచ్చా".

"చుట్టు తిరిగి రావే నా చిట్టితల్లీ అని వీధివేపు రా. గోడ మీది పిల్లి వాటంగా దొడ్డి గోడ మీది నించేనా ఇన్విటేషనూ" శ్యామల నవ్వి చెయ్యి పూపింది.

శోభ కారులో వచ్చి వాకిలికెదురుగా ఆపి, కారు హారన్ కొట్టింది.

"ఈ వైభవమెన్నాళ్ళో" అంటూ వచ్చింది శ్యామల.

"ఇవాళ వాన వస్తుందేమో! త్వరగా తెమిలావే" నవ్వుతూ కారు స్టార్ట్ చేయబోయింది శోభ.

"ఉండు, లింగులిటుకూ వంగుమారు పటుకూ" అని మని ద్దరమేనా? మా ఆడబడుచూ ఆమె కూతురు గూడా వస్తున్నారు. కారు చూసి సరదా పడుతున్నారు. కొత్త కారులాగా వున్నదే శోభా! 'కొత్తొకవింతా పాతొక రోతా' అన్నారు."

"తోచీ తోచనమ్మ తోటికోడలు పుట్టింటికెళ్ళిందని యీావి డెందుకొచ్చిందీ? మీ యిద్దరి మధ్యా వచ్చిగడ్డి వేస్తే భగ్గుమం టుందని విన్నానే" శోభ నవ్వింది.

చెవిటి పెద్దమ్మా! చాంతాడు తేవే అంటే మా అమ్మ పుట్టిల్లు బెజవాడ అన్నదిట. ఈవిడ సయానా ఆడబడుచు గాదు. పరుసకు ఆడబడుచు. దిగి తలుపు తీయి. తలబిరుసనుకోదూ. ఆమెకు కారు తలుపు తీయటం రాదు'' అన్నది శ్యామల.

''వెర్రి కుదిరింది. రోకలి తలకు చుట్టమన్నాడట. తలుపు నీ వేపే వున్నది. నీ ముక్కేదిరా అంటే తలచుట్టూ వేలు తిప్పి చూపాడుట. నేనున్నవేపెందుకొస్తుందీ ఆడబడుచూ తలుపు నువే తీసి పట్టుకో'' అన్నది శోభ.

ఇన్ని కంతులు కోశాగానీ నా కంతి అంత నెప్పి యేదీ లేదన్నాడట. తలుపు రావటం లేదు. ఆమెగారు నీవున్న వేపే కులుకుతూ వస్తున్నారు దిగు'' అన్నది శ్యామల.

శోభ నవ్వుతూ దిగింది. వెనుక సీటు తలుపు తీసి పట్టుకున్నది. "రండి, రండి వదినగారూ! కడుపులో లేనిదీ కావిలించుకుంటే వస్తుందా? తలుపు తీసి పట్టుకుంటే గౌరవిస్తున్నట్టేనా" అన్నది.

"నీ నోరు నవ్వుతుంటే నొసలు వెక్కిరిస్తున్నాయి మరదలా" నవ్వుతూ కూతుర్ని నెట్టి తానూ కారులో దూరింది వదినగారు.

"తను దూర కంత లేదు, మెడకో డోలని, కూతుర్నెందుకు తెచ్చారూ? ముగ్గురిచోటు మీ ఒక్కరికే చాలదు. శోభ నవ్వి కారులో చక్రం ముందున్నది.

"నక్క బుట్టీ ఆరువారాలు గాలేదు. 'ఇంత గాలీ వానా నేనెన్నడూ చూడలేదు' అన్నదిట. వదిమందిని వెంటేసుకొచ్చానంటావా? గొడ్రాలికేం తెలుసు బిడ్డ నెవ్వాలని, కూతురేదీ నీకూ పుట్టివుంటే నువూ దాన్ని వెంటేసుకునే వచ్చేదానివి. శోభ కారుస్టార్టు చేస్తూ అన్నది. సత్రికాయ లేదనా అంటున్నారు వదినగారు. యెద్దుకేం తెలుసు అటుకుల రుచి? టింగు రంగా అని వెళ్ళొస్తేనే మజా".

అలా సరసాలాడుతూ థియేటర్ చేరి అందులో దూరారు. లైట్లు ఆరిసై. పిక్చర్ మొదలైంది.

"తావలచింది రంభ. తామునిగింది గంగ. యేమన్నా బాఫుందా పిక్చరూ? యెందుకు తోలుకొచ్చావూ?" అన్నది వదిన.

యెక్కువసేపు కాలం వ్యర్థంచేసే అవసరం లేకపోయింది. కరెంట్ కోత వడింది. ఆ హాలుకి జనరేటర్ లేదు.

"పురుట్లో సంధి కొట్టింది. వదినగారి కోరిక తీరింది. కరంట్ పోయింది. డబ్బు వావస్ చేస్తాడేమో కనుక్కో శోభా!" శ్యామల నవ్వుతూ అన్నది.

"గోడకొట్టిన సున్నం, వెలయాలుకిచ్చిన సొమ్మూ రావట. మూడొంతులు చూశారు. డబ్బు యివ్వము అంటున్నారు శ్యామలా!"

"అదెల్ల మన మేలు కొరకే, కాఫీ వేళైంది. మంచి టిఫిన్ చేసుకుని, స్ట్రాంగ్ కాఫీ తాగుదాం పదండి" అన్నది వదిన.

"తిండికి తిమ్మరాజు, పనికి పోతరాజు మా వదినగారు. మీరే చేయాలి వదినగారూ!" అన్నది శ్యామల.

"అదే పతకమైతే అమ్మకు బతకనా అన్నార్ట. పదార్థాలు యివ్వి నేనే చేస్తా. నాక్కావల్సినంత తిని యితరులకూ మెక్క పెడతా. లోభీ నీ సొమ్ము లోకుల పాలూ, పాపీ నీ సొమ్ము పరులపాలూ అని నీ డబ్బు థియేటర్‌వాడి పాలైంది శోభా!" వదిన నవ్వి శోభ నెత్తిమీద రాచింది.

"ఉపాయం తెలియనివాడిని వూళ్ళోనించి తరిమేయమన్నారు వదినగారూ! ఇంట్లో అన్నీ నిండుకున్నాయి. డబ్బేయరూ? అదుగో కాఫీ ఫలహారశాల. అందరికీ సరిపోయేవి తిమబండారాలూ కాఫీ తెస్తా" శ్యామల నవ్వుతూ వదిన ముందు చెయ్యి జాపింది.

వదిన కొరెక్కుతూ అన్నది కొంగు ముడి వూడదీసి అందించింది. "లోభికి మూడొందల నష్టం. నాకు నిద్రా చెడింది. డబ్బూ వదిలింది. నీచేత మాటా పడ్డాను". శ్యామల బుగ్గలు పొడిచింది వదిన.

నవ్వుకుంటూ యిల్లు జేరారు.

"దిగు దిగు నాగన్నా, దివ్య సుందరనాగ! దిగరా! నాగా దిగరా! తలుపు దగ్గర పాట పాడండీ దిగరా వదినగారూ!" శోభ తలుపు తీసి పట్టుకున్నది.

"పిట్ట కొంచెమైనా కూత ఘనం అన్నట్టు యిదేం మర్యాద!" వదిన దిగి కూతుర్ని దింపింది. లోపలి కెళ్ళారు.

"ప్రయాణం అబద్ధం ప్రసాదం నిబద్ధి అయింది వదిన గారూ. అన్నీ చేసే వున్నాయి. ఫ్లాస్కులో కాఫీ వున్నది. తిని తాగుదాం. కూచోండి" ఫాను వేసింది శ్యామల. లోపలికెళ్ళింది.

"పెళ్ళికెళ్తూ పిల్లిని చంకబెట్టుకెళ్ళాడట" శోభ నవ్వింది.

"మోటువాడికి మొగలిపూవి స్తే యెక్కడో పెట్టుకున్నాడట. నన్నేడిపించలేవు శోభా మరదలా! నాకూ మోటు సామెత లొచ్చు. సభ్యత కాదని చూస్తున్నా" అన్నది వదిన.

శ్యామల చిట్టిగారెలు, పకోడీలు, ఖూంది, పూస ప్లేట్లల్లో పెట్టి తెచ్చింది. మంచినీళ్ళ గ్లాసులు, కాఫీ ఫ్లాస్కు, కప్పు సాసర్లూ వుంచింది మధ్య బల్లమీద.

"యేదీ యేదీ వినిపించరూ. మళ్ళా యెప్పుడో!" శ్యామల కూచున్నది అంతా తినసాగారు.

"చెంపలు చెరిసిన పెళ్ళికూతురా చావలి వారొచ్చారు ముద్దు ముద్దుగా మాటాడవే అంటే, వుడికే వుడికే పప్పులో పోసేదా? కాలే కాలే గంజిలో కాలుపెట్టేదా? తమ్ముడి కంట్లో వేలు పెట్టేదా? అమ్మా నీ నోట్లో కర్ర గుచ్చేదా? అన్నదట" నీకంటె రెండాకు 'క్కువే చదివానో మరదలా అన్నది వదిన. అంతా నవ్వుకుంటూ తినసాగారు!

[] ◦ []